# ఉద్యోగం

శ్రీ చిల్లర భావనారాయణ

స్థలం : ఒక మిల్లు ఆఫీసుముందు వరండా.

సమయం : మధ్యాహ్నం ఒకటిన్నర.

రాజారావుకు దాదాపు ముప్ఫై సంవత్సరాలుంటై మనిషి సన్నగా పొడుగ్గా వుంటాడు. చినిగిపోయి చాలీచాలని పాంటు కోటు వేసుకొని అధికారి పిలుస్తాడేమో అని ఆదేపనిగా డ్రెస్ సర్దుకుంటూ నిరీక్షిస్తుంటాడు. లోపల్నుండి ప్యూన్ వస్తాడు.

రాజా ఇదిగో బాబూ ఇలా రా.

ప్యూన్ : ఎవరండీ మీరు – ఎవరికోసం వచ్చారు?

రాజా : నాపేరు రాజారావ్. మానేజర్ని చూట్టానికి వచ్చాను.

ప్యూన్ : ఎందుకు?

రాజా ఉద్యోగానికి.

ప్యూన్ ఇక్కడేం వుద్యోగాలు లేవు వెళ్ళరండి.

రాజా : ఆ సంగతి నువ్వెట్లా చెప్పగలవు?

ప్యూన్ : నాకు తెలీని విషయం అంటూ ఈ ఆఫీసులో వుంటుందేంటి – అయినా మీరీ వరండాలో ఈలా తచ్చట్లాడుతూ తిరగటానికి వీల్లేదు ఇక్కణ్ణుంచి వెళ్ళండి.

రాజా : నీ పుణ్యముంటుంది బాబూ కాస్త ఆయనతో మాట్లాడిపోనియ్. నీవల్ల నాకెంతైనా సహాయం కావాలి అసలు అధికార్లదేముంది. వాళ్లు గర్వంకొద్ది గ్రుడ్డిగా ప్రవర్తిస్తారు. అంతా మీ చేతుల్లోనే వుంది .. ఈ అప్లికేషన్ కాస్త లోపలియ్యి బాబు.

ప్యూన్ : ఆయన చాలా ఆగ్రహంగా ఉన్నారు ఇప్పుడీకాయితం ఇస్తే బుట్టదాఖలా చేస్తారు.

రాజా : కోపం దేనికి?

ప్యూన్ : వారి అల్లుడుగారొస్తున్నారట యివ్వాళ.

రాజా : కూతుర్ని తీసికెళ్ళానికే!

ప్యూన్ : కాక ఆయ్యగార్ని తీసికెళ్ళాని కనుకున్నావా?

రాజా : అదికాదు ఆ అల్లుడికి ఇప్పుడేం తొందరొచ్చిందని.

ప్యూన్ : అసలు అయ్యగారు అమ్మాయిగార్ని పంపకేం. ఆయనగార్ని ఇక్కణ్ణే వుండిపొమ్మంటున్నాడు. కాని వప్పుకోటంలేదు.

రాజా: ఆ దౌర్భాగ్యుడికి ఇదేం పొయ్యేకాలం నాకొమాత్రం ఆసరావుంటే . అయితే మీరు ఆ విషయం తాపీగా కాఫీ త్రాగింతరవాత మాట్లాడుకోవచ్చుగాని ఈ అప్లికేషన్ లోపలపెట్టు బాబు

ప్యూన్ : ఇప్పుడు కాదులెండి అయ్యగారు టిఫెన్ తిని చల్లబడ్డాక ముందు పెట్టొచ్చు. మా కష్టాలు మీకేం, తెలుస్తై. అయ్యగారి వాలకం కనిపెట్టి యిట్టి కాయితాల మీద ఆర్డర్లేయించుకోస్తాం. హెడ్ గుమాస్తాగారికూడ నేనంటే మహా యిది.

రాజా : ఇదిగో ఈ బేడ తీసుకోవెళ్ళి కాఫీ త్రాగిరా. తర్వాత మాట్లాడుకోవచ్చు. (డబ్బు లిస్తాడు)

ప్యూన్ : తమరు రారూ.

రాజా : నే నిప్పుడే పుచ్చుకున్నాలే.

ప్యూన్ : సరే – ఆ కాయితం కూడా నా చేతి కివ్వండి.

.. .. . .. ..

రాజా : కష్టం! వీడికష్టం ఆలోచించాలిట. నా కష్టం ఎవరాలోచిస్తారు? ఇవాళ్టి వుద్యోగప్రయత్నానికి పాత కాగితాలమ్మి రెండణాలు శ్రీమతి మూటగట్టింది నిన్న .. అదిగో ఎవరాయన .. మ్యానేజరే. లోపల లేకున్నమాట... గుడ్ మార్నింగ్ సార్.

మానే (లోపలికి పోయేవాడు ఆగి) ఎవరు నువ్వు?

రాజా : నిరుద్యోగిని.

మానే : ఇక్కడేం వుద్యోగాలు లేవు.

రాజా . వున్నయ్యని విన్నాను సార్.

మానే : ఎవడా చెప్పిన వెధవ!

రాజా : క్షమించాలి సార్ – కరుణించాలి సార్.

మానే : సరే లోపలికిరా మాట్లాడుదాం.

.. ......... ...

...............

మానే : నువ్వేం చదువుకున్నావ్.

రాజా : B A., L., L. B

మానే : బోర్డు కట్టుకోకపోయావ్.

రాజా : డబ్బులేదండి.

మానే : ఇన్నాళ్లూ ఏంచేశావ్.

రాజా : నాటకాల్లో వేషాలేశేనాణ్ణండి.

మానే : ఇప్పుడెందుకు మానేస్తున్నావ్?

రాజా : రాబడి బొత్తిగా లేకండి.

మానే : ఏ ఏ వేషాలేసేవాడివి?

రాజా : (సంకోచిస్తూ నవ్వుతాడు కొద్దిగా)

మానే : ఇకిలిస్తావేమయ్యా.

రాజా : చంద్రమతి, సావిత్రి.

మానే : సరే ఇంతకూ మాకు బిల్లుకలెక్టరు వాడు కావాలి

రాజా: పోనీ టైపిస్టు వేకన్సీ వుందిట...

మానే : వున్నమాట నిజమేగాని ..

రాజా : పిల్లలు కలవాణ్ణండీ (దీనంగా)

మానే : అందరికీ వున్నారు.

రాజా : తింటానికి కూడా సరిగ్గా తిండి లేక

మానే : పెళ్లెందుకు చేసుకున్నావ్.

రాజ : పొరపాటేనండి.

మానే : ఆ టైపిస్టు వుద్యోగం నీక్కాదు. శారదానికేతనంలో మొగుడొదిలేసిన ఒక అనాథవుంది, ఆమెకోసం రిజర్వుచేశాను ఆలాటివాళ్ళకి సాయం చేయకపోతే దేశగౌరవం ఏముందిక.

రాజా : నేను ఆమెకన్నా అనాథనండీ సార్

మానే : ఒప్పుకోను.

రాజా : ఆమె ఒక్కతే ప్రాణి. కాని నా జీవానబడి పెళ్లాం పిల్లలు వునూరుమని పోతారండి.

మానే : చదువుకున్న భార్యను చేసుకోకపోతే ఇంతే

రాజా : అంటే మీ వుద్దేశ్యం?

మానే : మధ్యతరగతి కుటుంబాల ఆర్థిక పరిస్థితి చక్కబడాలంటే స్త్రీ పురుషులిద్దరూ పనిచేయాలి.

రాజా : ఒప్పుకున్నానండి.

మానే : నువ్వొప్పుకుంటే ఎంత ఒప్పుకోకపోతే ఎంత. అదీ యథార్థం

రాజా : చిత్తం గ్రహించా...సండిమరి వుద్యోగం?

మానే : అదేం లాభం లేదు. వెళ్ళు. నాకు చాల తొందరపని వుంది.

.. .... .. ...

రామం : ఏమన్నాడ్రా.

రాజా : ఖాళీ లేదుట.

రామం : ఆ టైపిస్టు ఉద్యోగముందిగా

రాజా : శారదానికేతనంలో ఓ అనాథ స్త్రీ వుందిట ఆమెకోసం రిజర్వు చేశాట్ట.

రామం : వత్తి బుకాయింపు

రాజా : అంతే నంటావా?

రామం : వాడికో లేడీని అపాయింటు చేయాలని మహాయిదిగా వుందిలే

రాజా : నిజంగానా?

రామం : మహా జల్సారాయుళ్ళే.

రాజా : సరే వెళ్ళొస్తాను.

రామం : సారీ బ్రదర్...

.. .............

........ ......

(రాజారావు ఇల్లు)

సీత : ఏమండీ ..అలా దిగాలుపడి కూచుంటె ఏంలాభం? ఎక్కడన్నా ఇవ్వాళ కూడ ప్రయత్నించక పోతే ఏంలాభం?

రాజా : ఏం అఘోరించమంటావ్ ... వెళ్తాను. ఇంట్లో ఎందుకూర్చుంటాను. ప్రతి ఆఫీసు చుట్టూ మరోసారి తిరిగొస్తాను.

సీత : ఆ టైపుపనికి ఎవరిచేతన్నా చెప్పించక పోయారూ

రాజా : నామీద ఆమాత్రం జాలిచూపే ఘరానావా డొహడుంటె యీ ఘోదు పంతా దేనికి. పిల్లలన్నం తిన్నారా?

సీత : ఆ. పాపం పెద్దవాడు నాన్నతో తింటానని ఒకటే గోల. చివరకి ఇంకొద్దిగా అన్నం పెట్టమని ఏడ్చాడు పాపిష్టి దాన్ని మనం ఎన్నాళ్ళని మంచినీళ్లతో బ్రతకగలం......పోనీ ఎవరన్నా అప్పిస్తారేమో...

రాజా : ఏం చూసి?

సీత : మరెట్లా?

రాజా : అదే ఆలోచన

సీత : మీ స్నేహితుడు రామం...

రాజా : ఇప్పటికే వాడికి చాలయివ్వాలి. వాడి పరిస్థితీ అధ్వాన్నం చతుర్మధ్యంగా వుంది.

సీత : ఇక మన కేది దారి!

రాజా : ఏయ్.. సరేగాని నీ పెద్ద చీర రవిక ఈలా తే.

సీత : అయ్యో ఇహ మళ్ళీ ఆ నాటకాలకి బయల్దేరితే కూడుగుడ్డా గతేం కానండీ. అవేం వందలు కుమ్మరించేనా చెప్పండి

రాజా : నువ్వరవక త్వరగా తీసుకురా.

సీత : సరే.. (వెళ్తుంది)

రాజా : ఉద్యోగం ఏలాగైతేనేం సంపాదించానా ఎక్కడైనా ధైర్యంగా అప్పుతేవచ్చు. వుడుతుందిక్కడ ఏలాగో సర్ది వాడుకొని బాగుపడగలం. ఆతర్వాత?

సీత . (వస్తూ) ఇదిగో......మళ్ళీ ఈ రోజునుండీ నాటకాలు మొదలు.

రాజా : ఈ రోజు నుండీ ఏంఖర్మం



"ఇదిగో ప్రస్తుతం ఈ యాభైతీసుకోండి"

పుట్టినప్పట్నుంచీ నాటకమే. జీవితమే ఓ పెద్దనాటకం (లేచివెళ్లూ) తలుపేసుకొని ఈ రోజేలాగో గడుపు.

సీత : మళ్లీ ఎన్నింటికి రావటం?

రాజా : పొద్దుపోతుంది.

.. ..... ......

........... ...

(మానేజర్ ఆఫీసుగది. రాజారావు చక్కని స్త్రీవేషం ధరించి, మాధుర్యమైన స్త్రీ కంఠంతో)

రాజా . లోపలికి రావచ్చునాండీ

మా : హలో.. ఆఁ ఎవరు! రాండి రాండి ఆ కుర్చీలో కూచోండి. మీ పేరు? (అంటూ వెకిలిగా నవ్వుతాడు)

రాజా : రాజ్యలక్ష్మి అండి.

మా : ఓ . ఏం పనిమీద వచ్చారు ?

రాజ్య : మీ ఆఫీసులో ఒక టైపిస్టు పోస్టు ఖాళీగా వుందని విని...

మానే : వెరీగుడ్, చూశారూ. మీ క్వాలిఫికేషన్?

రాజ్య : మెట్రిక్ ప్యాసైనాను. టైపింగ్ హయ్యర్ ప్యాసైనా.

మా : వెరీగుడ్-వెరీగుడ్. ఆఁ చూశారూ. ప్రస్తుతం మీకు మొత్తం వంద రూపాయీలు జీతం - ఆతర్వాత...

రాజ్య . తమ అభిమానం ఆదరణ వుంటే అంతే చాలు.

మానే : మనస్సు కలవాలేగాని మీకెంతైనా సాయం చేయనుటండి. ఆ వైదిబై మీకు పనిలో ఏం తొందరలేదు. మీ చేతనైనకాడికి చెయ్యండి. మీకేమనా కష్టసుఖాలుంటె నాతో సరాసరి వచ్చి నిరభ్యంతరంగా చెప్పేయండి.

రాజ్య : మంచిది, అలాగే.

మానే : మాయిల్లుకూడా దగ్గరే. మీరుండటం ఎక్కడ ?

రాజ్య . కొత్తపేట.

మానే : చాలాదూరం.

రాజ్య . కడుపుకోసం రావాలి ఏం చేస్తాం.

మానే : అంతదూరంనుండీ రావాల్సిన శ్రమ ఎందుకు. మామేడపై భాగం ఖాళీగానేవుంది

రాజ్య . మీరు నిజంగా చాల దయామయులండి.

మానే : (ఇకిలించి) ఏదో - నాహృదయం అటువంటిది - మరి పనిలో యివాళే ప్రవేసిస్తారా.

రాజ్య : రేపు మంచిరోజు.

మానే పోనీలెండి.

రాజ్య : అడిగానని ఏమీ అనుకోకపోతే. .

మానే : ఏం కావాలి

రాజ్య : ఏదో బీదసంసారం. ఆఫీసుకి కాస్త నీటుగా రావాలంటే మరో నాలుగు చీరలైనా కావాలి.

మానే : డబ్బు అవుసరమా?

రాజ్య : అడ్వాన్సు పేమెంటు కొంత,

మానే . ఓ అలాగే.. ఇదిగో ప్రస్తుతం ఈ యాభై తీసుకోండి.

రాజ్య . సాయంత్రం తమని యింటి దగ్గర కలుసుకుంటాను.

మానే : ఓ తప్పకుండా కలుసుకోవాలి.

రాజ్య థాంక్ యు మై డియర్ సార్

★


శుభ్రంగా ఉతకడానికి



వాష్‌వెల్

(పరిశుద్ధమైన బారు సబ్బు)



మద్రాసు ప్రభుత్వము
తయారు చేసినది.
కేరళా సోప్ ఇన్‌స్టిట్యూట్,
కోళిక్కోడ్

SISTAS-KS 19 TEL



వైబ్రో
గర్భాశయ రోగనివారిణి

సర్వ గర్భాశయ వ్యాధులను పూర్తిగా పోగొట్టి, సత్సంతానమును కలుగజేయుటలో మా వైబ్రో మిక్కిలి ఘనతవహించినది అన్ని షాపులలో దొరకును.

రు 2-8-0

కృష్ణా లేబరేటరీ
★ బెజవాడ ★



32 సంవత్సరముల అనుభవముగల
రెడ్డి అండ్ కో., వారి
(రిజిష్టర్డు)
కుష్ఠు, బొల్లి, సుఖరోగోది
చికిత్సలకు నేడే సంప్రదించండి.

నకలుమందులు చూసి మోసపోకుడు.
అన్ని భాషలలో కేట్లాగు ఉచితము.
హెడ్ ఆఫీసు: రెడ్డి అండ్ కో.,
గోపాలపురం.
(తూర్పుగోదావరి)

బ్రాంచిలు:- నెల్లూరు, బెజవాడ, రాజమండ్రి, సికింద్రాబాద్, విశాఖపట్నం, బరహంపురం మొదలగు పట్టణములలో.



గనోక్యూర్
అన్ని సెగలకు గంటలలో గుణము
ఈశ్వర ఫార్మసీ, రాజమండ్రి.